తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ మంగళవారం 14-5-2024 పేజీల్-12

# జగన్‌కు అనుకూలంగా ఫలితాలు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మే13: పోలింగ్ స్టేషన్ల దగ్గర కరెంటు కోతలు లేకుండా ముగ్గురేసి అధికారులను పెట్టి ప్రభుత్వం చాలా కష్టపడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. జనరేటర్లను కూడా అందుబాటులో ఉంచారన్నారు. ఐదేండ్లకోసారి జరిగే ఈ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు

మిగతా 2లో..




# ప్రశాంతంగా పోలింగ్..

## సజావుగా, శాంతియుతంగా పోలింగ్

## పోలీసుల విశేషకృషిని అభినందించిన డీజీపీ

తెలంగాణలో ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి పోలీసుల విశేషకృషి దాగి ఉందని, ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి.. పోలింగ్ వరకూ ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో విధులు నిర్వర్తించారని, వారి సేవలకు హ్యాట్సాఫ్ చెబుతున్నట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ సజావుగా, శాంతియుతంగా జరిగినట్లు డీజీపీ రవిగుప్తా వెల్లడించారు.

మావోయిస్టు ప్రాంతాల్లో రాష్ట్ర పోలీసులు, కేంద్ర బలగాలు విస్తృతంగా నిర్వహించిన తనిఖీల వల్ల ఎలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోలేదని, సాయంత్రం నాలుగు గంటలకే మావోయిస్టు ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఎన్నికల ప్రారంభమైన దగ్గర్నుంచి.. చివరి ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌కు చేరేవరకూ డీజీపీ ఆఫీసులోని కంట్రోల్ సెంటర్ నుంచి సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికలు ముగిసే వరకూ మొత్తం స్వాధీన సొత్తు విలువ రూ.191కోట్లకు చేరిందని డీజీపీ తెలిపారు. వీటిల్లో నగదు 98.82 కోట్ల వరకు పట్టుబడిందన్నారు. రూ 10.81 కోట్ల విలువైన మద్యం, రూ.7.11 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.62.77 కోట్ల విలువైన ఆభరణాలు, రూ.11.65 కోట్ల విలువైన ఉచితాలతో కలిపి మొత్తం రూ.191.16 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క దుర్ఘటన కూడా జరగకుండా బందోబస్తు నిర్వహించిన హోంగార్డు నుంచి ఏడీజీ స్థాయి అధికారి వరకూ అందరికీ డీజీపీ రవిగుప్తా కృతజ్ఞతలు తెలిపారు. వారి బందోబస్తుకు సహరించిన పోలీసు కుటుంబాలను కూడా డీజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ ఆఫీసర్స్ ఏడీజీలు సంజయ్‌కుమార్ జైన్, మహేశ్ భగవత్ పాల్గొన్నారు.

# బీజేపీ 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుంది

## మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థిగా 3 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వారు ఓటర్లకు డబ్బులు చూపి ప్రలోభాలకు గురి చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా.. ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని పేర్కొన్నారు.ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని డీకే అరుణ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చెప్పకుండా.. తనపై వ్యక్తిగత దూషణలు చేశారని తెలిపారు. ఒక మహిళ అని కూడా చూడకుండా తనను కించ పరిచారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ నాయకులు అనేక

మిగతా 2లో..



# ఆధారాలు సరిపోల్చకుంటే ఎలా?

## ఎన్నికల సిబ్బందితో అర్వింద్ వాగ్వాదం

నిజామాబాద్,మే13: నిజామాబాద్‌లోని ఓ పోలింగ్ కేంద్రానికి వెళ్లిన బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్.. అక్కడ పోలింగ్ జరుగుతున్న సరళిని పర్యవేక్షించారు. ఈ క్రమంలోనే.. పోలింగ్ బూతులో పలువురు ముస్లిం మహిళలు ఓట్లు వేస్తుండగా.. అక్కడి వెళ్లి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఓటేసేందుకు వచ్చిన ముస్లిం మహిళల ముఖాలు, ఆధార్ కార్డులను సరిపోల్చకుండానే ఓటింగ్‌కు ఎలా అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. డ్యూటీ చేస్తున్నారా.. టైంపాస్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. వాళ్లు

మిగతా 2లో..

# ముస్లిం ఓటర్ల ఐడీ పరిశీలించిన మాధవీలత

## కేసు నమోదు చేసిన పోలీసులు

హైదరాబాద్,మే13: నాలుగో విడత లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీలత తన నియోజకవర్గంలోని ఓ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ సరళని పరిశీలించారు. బూత్‌లో కూర్చున్న ముస్లిం ఓటర్ల బురఖాలను తొలగించమని కోరి ఓటర్ ఐడీల వెరిఫికేషన్ చేశారు. అజాంపూర్ లోని పోలింగ్ బూత్ నెంబర్ 122లో ఈ వెరిఫికేషన్ చేశారు. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై కేసు నమోదైంది. ఎన్నికల అధికారి రొనాల్డ్ రోస్ ఆదేశాలతో మలక్‌పేట్ పీఎస్‌లో పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. ఓటర్ల

మిగతా 2లో..

# పరకాల మండలం నాగారంలో టెన్షన్

వరంగల్,మే13: తెలంగాణలో పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ పక్రియ పూర్తయింది. కాగా.. పోలింగ్? రాష్ట్రమంతటా ప్రశాంతంగా జరగ్గా, కొన్నిచోట్ల మాత్రం చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. తాజాగా.. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్-కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ తలెత్తింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా పరకాల మండలం నాగారంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలింగ్ సెంటర్ దగ్గర బీఆర్ఎస్-కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో.. ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట

మిగతా 2లో..

# జగన్‌కు అనుకూలంగా ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

వేయాలని కోరారు. దయచేసి అందరూ బయటికి వచ్చి పోలింగ్ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇవాళ నంది నగర్ లోని జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న కేటీఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనకు సోదరుడి లాంటి వారని, ఈ ఎన్నికల్లో ఆయన మంచి ఫలితాలు సాధిస్తారనే నమ్మకం తనకు ఉందని అన్నారు. ఆరు గ్యారంటీలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఒక గ్యారెంటీని సగం సగం అమలు చేసిందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తాను ముఖ్యమంత్రిని గుర్తించాలని అన్నారు. కరెంటు కోతలు, నీటి కొరతల వంటి అసలైన సమస్యల పైన రేవంత్ రెడ్డి దృష్టి పెట్టాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ప్రజలు ఎవరికి ఓటేస్తారో నాలుగో తేదీన తేలుతుందని అన్నారు. పదేండ్ల నుంచి నరేంద్ర మోడీ ప్రజలని మోసం చేస్తుంటే.. వందరోజుల నుంచి ఇక్కడ రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ కోసం తెలంగాణ భవిష్యత్తు కోసం తాను ఓటేశానని, అందరూ ఓటేయాలని కోరారు.

# ఉప్పల్‌లో విషాద ఘటన

## ఓటేసేందుకు వచ్చి కుప్పకూలిన మహిళ

హైదరాబాద్,మే13: హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో విషాదం చోటు చేసుకుంది. ఉప్పల్‌లోని ఆంధ్ర యువతి మండలిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నంబర్ 349లో ఓటు వేసేందుకు ఓ మహిళ వచ్చింది. ఓటు వేసిన తర్వాత పోలింగ్ కేంద్రంలోనే ఆమె కుప్పకూలిపోయారు. దీంతో హుటాహుటిన ఆమెను ఉప్పల్‌లోని టీఎక్స్ హాస్పిటల్‌కు తరలించగా, అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని భరత్‌నగర్‌కు చెందిన గట్టు విజయలక్ష్మి(65)గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం 12.10 గంటలకు చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ముంబైలో ఈదురుగాలుల బీభత్సం

## హోర్డింగ్ కూలి ముగ్గురు దుర్మరణం

ముంబై,మే13: దేశ ఆర్థిక రాజధాని ముంబైలో సోమవారం సాయంత్రం భారీ ఈదురుగాలులు పెను బీభత్సం సృష్టించాయి. తేలికపాటి వర్షంతో పాటు బలమైన గాలులు వీచడంతో ఘట్కోపార్ ప్రాంతంలో భారీ హోర్డింగ్ పేకమూడలా కుప్పకూలి నలుగురు దుర్మరణం పాలయ్యారు. సుమారు 57 మంది గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. హోర్డింగ్ కింద సుమారు 100 మంది చిక్కుకుని ఉంటారని అంచనా వేస్తున్నారు. ఘట్కోపార్ ప్రాంతంలో భారీ బిల్‌బోర్డ్ కుప్పకూలి పెనువిపత్తు సంభవించిన ఈ ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్టు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. 'బిల్‌బోర్డ్ కింద చిక్కుకున్న 47 మందిని ఇంతవరకూ సురక్షితంగా బయటకు తెచ్చాం. యుద్ధప్రాతిపదికన ముంబై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్, డిజాస్టర్ మేనేజిమెంట్ సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాం' అని ఫడ్నవిస్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. బ్రుహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భూషణ్ గగ్రాని ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియజేస్తూ, ఎన్‌డీఆర్‌ఎఫ్ టీమ్‌ను కూడా రంగంలోకి దింపామని, గ్యాస్ కట్టర్లను కూడా ఘటనా స్థలికి పంపామని చెప్పారు. హోర్డింగ్ కుప్పకూలిన ఘటనపై రైల్వే అండ్ అడ్వర్‌టైజ్‌మెంట్ కంపెనీ ఎగో మీడియాపై డిజాస్టర్ మేనేజిమెంట్ యాక్ట్ కింద బీఎంసీ ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. కాగా, క్షతగాత్రులను తక్షణ చికిత్స కోసం రాజావాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# కన్నూరు జిల్లాలో బాంబు పేలుడు ఘటన

## తప్పిన ప్రమాదంతో ఊపిరి పీల్చుకున్న జనం

తిరువనంతపురం,మే13: రాజకీయ ఉద్రిక్తతల నడుమ కేరళలోని కన్నూరు జిల్లాలో సోమవారం ఉదయం బాంబు పేలుడు ఘటన అందర్నీ ఉలిక్కిపడేలా చేసింది. అయితే, ఈ పేలుడులో ఎవరూ గాయపడకపోవడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. చక్కరక్కాల్ సమీపంలోని బవాడె ప్రాతంలో ఈ పేలుడు సంభవించిందని, ఆ సమయంలో అక్కడికి సమీపంలోనే పోలీసు సిబ్బంది మోహరించి ఉన్నట్టు అధికారులు తెలిపారు. వెంటనే అక్కడకు చేరుకున్న బాంబ్ స్క్వాడ్ గాలింపు చర్యలు చేపట్టిందని, బాంబు విసిరిందెవరనే విషయం ఇంకా నిర్దారణ కాలేదని చెప్పారు. కాగా, పేలుడు పదార్థం ఐస్‌క్రీ బాల్ కంటైనర్ల రూపంలో ఉన్నట్టు పేరు వెల్లడించడానికి నిరాకరించిన పోలీసు అధికారులు తెలిపారు. ఆదివారంనాడు జరిగిన ఒక టెంపుల్ ఫెస్టివిల్ సందర్భంగా సీపీఎం, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ తలెత్తిందని, ఈ క్రమంలో స్వల్ప తీవ్రతతో సోమవారం ఉదయం జరిగిన బాంబు పేలుడు కలకలం సృష్టించిందని చెబుతున్నారు. తాజా ఘటనపై చక్కరక్కాల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మా అమ్మపై నాలుగేళ్లుగా అత్యాచారం


## ప్రజ్వల్ రేవణ్ణపై మహిళ ఫిర్యాదు
## సిట్ ఎదుట ప్రత్యక్ష వాంఙ్మూలం

బెంగళూరు,మే13: లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. లైంగిక వేధింపులకు సంబంధించి ఫిర్యాదు చేసిన ఓ మహిళ.. హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించి షాకింగ్ విషయాలను బయటపెట్టింది.తన తల్లిపై నాలుగైదేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు ఆ మహిళ ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించాడని తెలిపింది. 'ఆయన మా అమ్మ ఫోన్‌కు కాల్ చేసి.. వీడియో కాల్‌లో మాట్లాడాలని నన్ను బలవంతం చేసేవాడు. నా దుస్తులు విప్పాలని అడిగేవాడు. నేను అందుకు నిరాకరిస్తే.. నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడు' అని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ప్రజ్వల్, హెచ్‌డీ రేవణ్ణ తన తల్లిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపింది. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరించి తనపై, తన తల్లిపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని.. కేవలం ముగ్గురు మాత్రమే వారి దారుణాలను బయటపెట్టారని చెప్పింది. ఈ ఘటన అనంతరం తమ భూమిని కూడా బలవంతంగా అమ్ముకోవాల్సి వచ్చిందని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకూ ప్రజ్వల్ రేవణ్ణ, ఆయన తండ్రిపై మూడు ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. హెచ్‌డీ రేవణ్ణను అదుపులోకి తీసుకున్న పోలీసులు మే 14 వరకు జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. మరోవైపు ప్రజ్వల్ ఈ ఘటన వెలుగులోకి వచ్చిన మొదట్లోనే దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే.

# ఇక పెళ్లి చేసుకోక తప్పేలాలేదు

## రాయబరేలి ప్రచారంలో ప్రజల ప్రశ్నలకు రాహుల్ స్పందన

లక్నో,మే13: ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఉత్తరప్రదేశ్ రాయ్‌బరేలీలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగిన విషయం తెలిసిందే. కేరళ వయనాడ్ ఎంపీ స్థానం మరోసారి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ ఆయన సిట్టింగ్ ఎంపీ. అలాగే, కాంగ్రెస్ కంచుకోట రాయ్‌బరేలీలో సైతం బరిలోకి దిగారు. ఇక్కడ ప్రచారంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సభలో పాల్గొన్న పలువురు జనం రాహుల్ జీ ఎప్పుడు పెళ్లి చేసుకుంటారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా స్పందిస్తూ.. 'ఇప్పుడు నేను త్వరలో పెళ్లి చేసుకోక తప్పేలా లేదు (అబ్ జల్దీ హి కర్నీ పడేగీ)' అని నవ్వి అభివాదం చేస్తూ ప్రసంగాన్ని ముగించారు. అక్కడే ఉన్న ప్రియాంక గాంధీ సైతం నవ్వుతూ ఉండడం కనిపించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ మొన్నటి వరకు పోటీ చేస్తూ వచ్చారు. ఆమె స్థానంలో రాహుల్ గాంధీ పోటీలో ఉన్నారు. ఈ క్రమంలో సోమవారం ప్రియాంక గాంధీతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బీజేపీ, ఎన్డీయే సర్కారు వైఖరిపై ఆయన తీవ్రంగా స్పందించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా రాయ్‌బరేలితో కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.ఇందిరా గాంధీ, సోనియా గాంధీ ఇక్కడి నుంచే పోటీ చేశారన్న రాహుల్.. ఇది తమకు కర్మభూమి లాంటిదన్నారు.



# ఆధారాలు సరిపోల్చకుంటే ఎలా?

మొదటిపేజీ తరువాయి..

ఎ÷–లాబ్రం చేస్తున్నారని ఓటేయటానికి అనుమతిస్తారా అని ప్రశ్నించారు. అసలు వచ్చిన వ్యక్తి ఓటరా కాదా ఎలా తెలుస్తుందంటూ నిలదీశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ల్ల÷దరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత.. పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న క్రమంలో అక్కడున్న ముస్లిం మహిళలను బుర్ఖాలు తీసి ముఖాలు చూపించాలని.. ఆధార్ కార్డులు పరిశీలిస్తూ ఆరా తీశారు. మాధవీ లత తీరుపై ఎంఐఎం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న. నేపథ్యంలోనే.. నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కూడా పోలింగ్ సింబ్బందితో వాగ్వాదానికి దిగటం చర్చనీయాంశంగా మారింది.

# ముస్లిం ఓటర్ల ఐడీ పరిశీలించిన మాధవీలత

మొదటిపేజీ తరువాయి..

స్లిప్‌లను పరిశీలించారనే ఆరోపణలతో ఆమెపై కేసు నమోదు చేశారు. మాధవీలత ఓటర్ ఐడీలు, స్లిప్‌లను పరిశీలిస్తూ ఓటర్లను తనిఖీ చేస్తున్న వీడియో వెలుగుచూసింది. ఓటర్ల ముఖాలను చూసి, వారిని గుర్తించిన తర్వాత ఓటింగ్‌కు అనుమతించాలని ఆమె అధికారులతో వాగ్వాదానికి దిగారు.ఓటర్ స్లిప్‌ల తనిఖీ ఎన్నికల నియమావళి ఉల్లంఘనే అని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్ రాజ్ (అఇక్ష ÷ఎతీజీబ ఖీజీతీ) అన్నారు. ఇక మధ్యాహ్నం 1 గంటకు తెలంగాణలో 40 శాతం పైగా పోలింగ్ నమోదైందని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో 50 శాతం పోలింగ్ నమోదైందని తెలంగాణ వికాస్ రాజ్ పేర్కొన్నారు.

# పరకాల మండలం నాగారంలో టెన్షన్

మొదటిపేజీ తరువాయి..

జరిగింది. అక్కడే ఉన్న పోలీసులు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను చెదరగొట్టారు. బీఆర్ఎస్ నాయకులు రత్నాకర్ రెడ్డి, నాగయ్య, గుండె వేణులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతల దాడిని నిరసిస్తూ పరకాల పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో.. పరకాల–హుజురాబాద్ ప్రధాన రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అయింది. మరోవైపు.. బీఆర్ఎస్ నేతలకు సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నారు పోలీసులు.

# బీజేపీ 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుంది



రకాలుగా తనపై దూషణలు చేశారని ఆరోపించారు. ఒక మహిళ ఎంపీ స్థానంలో పోటీ చేస్తే ప్రజాదరణ తట్టుకోలేక తనను ఓడించేందుకు విచ్చలవిడిగా మద్యం, డబ్బులు పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల పాలనలో ప్రజలను నుండి తీవ్ర అసంతృప్తి కొని తెచ్చుకుందని తెలిపారు. నరేంద్ర మోడీ అభివృద్ధి పనులను చూసి దేశ భవిష్యత్ కోసం.. గ్రామ గ్రామాన యువకులు, మహిళలు, వృద్ధులు బీజేపీకి ఓటేసి మద్దతు తెలిపారన్నారు.

# ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారు

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13. ఓటర్లు ఎంతో ఉత్సాహంగా ఉదయం 7 గంటలకే పోలింగ్ బూతులకు వెళ్లి వరుసలో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుంటున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గానికి జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ లు పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 245 మహిళా పోలింగ్ బూతులో తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ డ్రైవర్స్ కాలనీలోని 187 వ పోలింగ్ బూతులో ఓటు వేశారు. జిల్లా పరిషద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ బూతును, పాత ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన దివ్యంగుల పోలింగ్ బూతులను ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బావయ్యను అభినందించారు. పోలింగ్ బూతులు పండుగా వాతావరణం తలపిస్తున్నాయని పలువురు ఓటర్లు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నందున ఓటర్లు సాధ్యమైనంత వరకు ఉదయం వేళలోనే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ వెంట ఎన్నికల సంఘం పేర్కొన్న 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి వెంట తీసుకెళ్లాలని, మొబైల్ ఫోన్లు అనుమతి లేదని స్పష్టం చేశారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా మూడు నియోజక వర్గాలలో పోలింగ్ సరళి, కదలికలు పరిశీలిస్తూ అధికారులు పలు సూచనలు చేశారు.

### ఓటింగ్ సరళిని పరిశీలించిన కాంగ్రెస్

# పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి



జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 13 జుక్కల్ నియోజకవర్గం మహమ్మద్ నగర్,భూర్గుల్, తున్కిపల్లి , గలిపూర్, ముగ్దుం పూర్, దూప్ సింగ్ తండ, నడిమి తండా, సింగీతం, తెల్గా పూరు గ్రామాలలో ఓటింగ్ సరళిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఓటింగ్ పర్సంటేజ్ ని పెంచే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు సూచించి ఓటింగ్ ను ప్రశాంతంగా ముగించే విధంగా చూడాలని గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించటం జరిగింది. వీరి వెంట మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ సమేతంగా

# గిరిజన సైనికులు ఓటు హక్కు వినియోగం

- తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ విద్యార్థి నాయకుడు శ్రీనివాస్ నాయక్ రాథోడ్
- మోహన్ నాయక్ గిరిజన శక్తి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు



జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 13 పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు-2024 సందర్భంగా "జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం" లోని కామారెడ్డి జిల్లా, నాగిరెడ్డిపేట్ మండలం, మాకు జన్మనిచ్చిన గడ్డ చెమెల్లకుంట తాండ గ్రామ పంచాయతీ (జప్తి జానకంపల్లి పోలింగ్ స్టేషన్)లో తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ విద్యార్థి నాయకుడు, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీ దేవసోత్ శ్రీనివాస్ నాయక్ రాథోడ్ గారు మరియు శ్రీ దేవసోత్ మోహన్ నాయక్ గారు, గిరిజన శక్తి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గార్లు తమ కుటుంబ సమేతంగా అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాల్లో ఓట్ల పండగ వాతావరణం కనిపిస్తోంది. ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలకు పెద్ద ఎత్తున ఓటర్లు తరలివస్తున్నారు. ఇదీ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనం. ఓటు హక్కు నిశ్శబ్ద విప్లవానికి నాంది. ప్రజలే న్యాయ నిర్ణేతలుగా ఇచ్చే ఎన్నికల తీర్పులో...భారత రాజ్యాంగం రక్షించబడాలి, ప్రజాస్వామ్యం ఫరిఢవిల్లాలి! మీరు కూడా మీ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోండి. ఓటు వేస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

# ఎన్నికలను బహిష్కరించిన తాండ వాసులు



మహమ్మద్ నగర్ మే13 ప్రజాజ్యోతి కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని పిప్పిరేగడి తాండ వాసులు ఎన్నికలను బహిష్కరించారు. ఉదయం 7 గంటలకు మొదలయ్యే పోలింగ్ ప్రక్రియ 11 గంటల దాటిన తాండ వాసులు ఒక్కరు కూడా ఓటును సద్వినియోగం చేసుకోవడంతో రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మండల అధికారుల సంఘటన స్థలానికి చేరుకున్నారు. తాండ వాసులు వాపోయారు పేర్కొన్నారు... ప్రతి ఎన్నికల్లో రాజకీయ నాయకులు ఎన్నికల ముందు వస్తున్నారు హామీలను ఇస్తున్నారు. కానీ వాటిని అమలు చేయట్లేదని తండా వాసులు వాపోయారు. ఇంతవరకు తమ గ్రామానికి రోడ్డు వేయలేదని, నీళ్లు లేవు వీధి దీపాలు లేవు ఎలాంటి వసతులు కల్పించడం లేదని ఆవేదన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ భిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, ఎస్సై సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, మరికొందరు తండాకు వెళ్లి మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో తిరిగి ఓటింగ్ ప్రారంభమైంది. తండాలో మొత్తం 153 ఓటర్లు ఉన్నాయని తాసిల్దార్ పేర్కొన్నారు.

# పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే

## - ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 13 కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు రామారెడ్డి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ బూత్లను పరిశీలించడం జరిగింది. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా ఎన్నికల అధికారులు ప్రజలకు సహకరించాలని అన్నారు. బూతులలో పోలింగ్ శాతం తెలుసుకొని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగించాలని,ఓటింగ్ శాతం పెంచే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు సూచించడం జరిగింది.ఎమ్మెల్యే తో తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు గురై మహిళా మృతి



నాగిరెడ్డిపేట మే 13(ప్రజా జ్యోతి) పాము కాటుకు గురై మహిళా మృతి చెందిన సంఘటన మండలంలోని కన్నారెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం కన్నారెడ్డి గ్రామానికి చెందిన మాటూరు దీవెన (64) ఆదివారం రోజు రాత్రి తన నివాసపు పూరి గుడిసెలో నిద్రపోగా రాత్రి రెండు గంటల సమయంలో ఎడమ చేతి భాగంలో మంట వస్తుందని కొడుకు యేసుకు తెలియజేయగా ఎడమ చేతికి రెండు గాట్లు కనిపించడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నించగా తన తల్లి చనిపోయిందని ఏదో గుర్తుతెలియని విషపు పాము కాటువేయడంతో అక్కడికక్కడే చనిపోయివుందని కొడుకు యేసు తెలిపారు. యేసు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న

# కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



కొడంగల్ మే 13 ప్రజా జ్యోతి న్యూస్ :: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలం లోని మిర్జాపూర్ గ్రామంలో ఓటు హక్కు ను సతీ సమేతంగా వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలంతా ఓటు హక్కు వినియో గించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేసేందుకు జనం చూపిస్తున్న చొరవ మరువలేనిదన్నారు.ఓటు మీ జీవితాన్ని మారుస్తుందని,భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేస్తుంది అని అన్నారు.

### నవాబుపేట్ మండల పరిధిలో

# ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

– నవాబుపేట్ మండల పరిధిలో70.7 శాతం పోలైన ఓట్లు



**నవాబుపేట్ మే 13 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల పరిధిలో మొత్తం 46 పోలింగ్ బూత్ లు ఉ ఒడగా ఇందులో 36,754 మొత్తం ఓట్లు ఉండగా. అందులో పోలైన ఓట్లు 25 వేల 988. మొత్తం పర్సంటేజ్ 70.7శాతం పోలైనయని ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపారు. ఈ నలభై ఆరు పోలింగ్ బూతుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిస్తాయని తెలిపారు.

# ఓటు హక్కును వినియోగించు కోవడం మన బాధ్యత

– మండలం పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి





**తాండూర్ మే 13 ప్రజా జ్యోతి:–** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా ప్రతి ఐదేళ్ల కోసారి వచ్చే సాధారణ ఎన్నికలలో భారత పౌరులమైన మనకు అత్యంత విలువైన ఓటు హక్కును వినియోగించుకోవడం మన బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ వీరేందర్ రెడ్డి పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేకమంది ప్రజలు వారి ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం పోలింగ్ స్టేషన్ ల వద్ద బారులు తీరానని చెప్పారు. ఓటు హక్కును వినియోగించుకోవడంలో ప్రజలు మంచి చైతన్యవంతులుగా అయ్యారనేది దీనికే నిదర్శనం అన్నారు. మండలంలో ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు, మహిళలు, యువకులు ఉన్నారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న

# కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి



**కొడంగల్ మే 13 ప్రజా జ్యోతి న్యూస్** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నం 244లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. .ఓటు మీ జీవితాన్ని మారుస్తుందని, భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేస్తుంది అని ప్రతి ఒక్కరూ తమ ఓటును వేసి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు , కార్యక్రమంలో చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి తో పాటు టౌన్ ప్రెసిడెంట్ ఎస్ ఎస్ కె నయీమ్, మిఠాయి రాజు, సిరాజుద్దీన్, మురారి వశిష్ట , అచ్చు గట్ల శ్రీకాంత్, మాఫీ వెంకటయ్య తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .

# పోలింగ్ స్టేషన్లలో మెడిసిన్‌ను పరిశీలిస్తున్న వైద్యాధికారి



**నవాబుపేట్ మే 13 (ప్రజాజ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల 46 పోలింగ్ బూతుల్లో ఆరోగ్యకరమైనటువంటి సమస్యలు తలెత్తకుండా మెడిసిన్ అందుబాటులో ఉండే విధంగా మెడిసిన్ ను అందుబాటులో ప్రతి పోలింగ్ బూతులో ఏర్పాటు చేయడం జరిగిందని నవాబుపేట్ మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన వైద్య సహాయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించిన చేయడం జరిగిందన్నారు. ఓటు వేస్తున్న ప్రతి గ్రామంలో వైద్య సహాయం కోసం మందులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవికాలం అయినందున ఎవరికి ఎలాంటి ఆరోగ్యకరమైన సమస్యలు ఉండకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కడ కూడా ఆరోగ్యపరమైనటువంటి సమస్యలు రాలేదని తెలిపారు.

### ఓటు హక్కును వినియోగించుకున్నా

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి

**పరిగి, మే 13 : (ప్రజా జ్యోతి)** పరిగి పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, శ్రీ దీప్తి రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజ దేవి, అర్చన రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, అన్వర్ సెట్, తదితరులకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



### ఓటు హక్కు వినియోగించుకున్న

# ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి




**కొడంగల్ మే 13 ప్రజా జ్యోతి న్యూస్ ::** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 237లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి తన ఓటు హక్కు ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేసేందుకు జనం చూపిస్తున్న చొరవ మరువలేనిదన్నారు. ఓటు మీ జీవితాన్ని మారుస్తుందని, భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని ఓటు హక్కు వినియోగంపై ముఖ్యంగా యువత దృష్టి సారించాలని , దేశానికి యువతే బలం బలగమని యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొంటూ పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీచంద్ రెడ్డి మెజారిటీతో గెలుపొందుతున్నాడని లేశారు . వారి వెంట కోడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , టౌన్ ప్రెసిడెంట్ ఎస్ ఎస్ కె నయీమ్ , టౌన్ ప్రచార కార్యదర్శి దాము , తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఉన్నారు.

# ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉండడానికి ఓటే పునాది

– యువనేత చించోడు అభిమన్యురెడ్డి

– సతీమణితో కలిసి ఓటేసిన యువనేత అభిమన్యురెడ్డి



**రాజాపూర్, మే 13 (ప్రజాజ్యోతి):–** బీఆర్ఎస్ యువ నాయకులు చించోడు అభిమన్యురెడ్డి తన సతీమణి రిషితా రెడ్డితో కలిసి రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామంలో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉండడానికి ఓటే పునాది అని అన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ ఓటుతోనే సాధ్యపడుతుందని...ప్రతి ఒక్కరు ఓటు పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అభిమన్యు రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# స్వగ్రామంలో ఓటు వేసిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల మే 13(ప్రజా జ్యోతి):** ప్రజలంతా ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి చేవెళ్ల మండలం తన సొంత గ్రామమైన ధర్మసాగర్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల మద్దతు తనకే ఉందని తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి చరిత్ర సృష్టిస్తుందన్నారు. మరో మారు మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు.

# ఓటు హక్కు మన ఆయుధం.. సద్వినియోగం చేసుకుందాం

– బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్



రాజాపూర్ మే 13 (ప్రజాజ్యోతి):- రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు మన ఆయుధమని... ప్రతి ఒక్కరం ఓటు హక్కును సద్వినియోగం చేసుకుందామని.. బీఆర్ఎస్ రాజాపూర్ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తన సొంత గ్రామమైన కల్లేపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా.. నిర్భయంగా తమ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా శ్రీశైలం యాదవ్ విజ్ఞప్తి చేశారు. అలాగే రాయపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ లు గంగాధర్ గౌడ్, నర్సింలు గౌడ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మల్లేష్ గౌడ్, మహేష్ గౌడ్ తమ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న కొండా కుటుంబం



శేరిలింగంపల్లి,మే13(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం ఆయన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని గొల్లపల్లి ధర్మసాగర్ మండల పరిషత్ పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే అత్యంత కీలకమని, తాము తమ పిల్లల భవిష్యత్తు తో పాటు దేశ భవిష్యత్తు కోసం ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పోలింగ్ ప్రక్రియలో విజయవంతంగా పనిచేస్తున్న పోలీసులు,పోలింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు.వారి విశిష్ట సేవలను కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ జోరుగా కొనసాగుతోందని, అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజలంతా తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొనాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు ఆయన భార్య సంగీత రెడ్డి, పెద్ద కుమారుడు అనందిత్ రెడ్డి,పెద్దకోడలు శ్రీయా రెడ్డి, చిన్న కోడలు రిషికా రెడ్డి తమ వినియోగించుకున్నారు.

# గెలుపు నాదంటే నాదే ఎవరి ధీమా వారిదే

– పోలింగ్ ప్రశాంతం

– ఈవీఎంలోని భవితవ్యం జూన్ 3వ తారీఖున







ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈ రోజు ఓటు హక్కు వినియోగించుకున్న పార్లమెంట్ అభ్యర్థులు పట్నం సునీత మహేందర్ రెడ్డి ఈటెల రాజేందర్ మరియు రాగిడి లక్ష్మారెడ్డి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ ఎన్నికలలో గెలుపు కోసం ఎవరి ధీమా వారు వ్యక్తం చేసినారు మల్కాజ్గిరి ఓటర్ సరళి ఏ విధంగా ఉండబోతుందో మూడో తారీకు భవితవ్యం తేలబోతుంది అప్పటివరకు వేచి చూడాల్సిందే.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కును

# వినియోగించుకున్న రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మే13(ప్రజాజ్యోతి) చేవెళ్ల పార్లమెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల లక్ష్మి విహార్ ఫేస్ 1 కాలనీ కమిటీ హాల్ లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.వారితో పాటుగా రాగం సుజాత యాదవ్,రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

## వికసించే భారత్ అని చెప్పే బిజెపి నేతలు

# దేశాన్ని విలపించే భారత్‌గా మార్చారు

– నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్

– రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, మే 13 (ప్రజా జ్యోతి) : సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు డివిజన్ లలో పోలింగ్ బూత్ లను మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ కోటిరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి పరిశీలించారు. ఓటింగ్ జరుగుతున్న తీరు, పోలింగ్ సరళిని అడిగి తెలుసుకొని పలు పోలింగ్ బూత్ లను పరిశీలించి బూత్ స్థాయి నాయకులకు ఓటింగ్ శాతాన్ని పెంచడానికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి నిర్మాణంలో ఓటు కీలకపాత్ర పోషిస్తుంది

– ఓటు హక్కును వినియోగించుకున్న డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి దంపతులు



రాజాపూర్ మే 13(ప్రజాజ్యోతి):- దేశ అభివృద్ధి నిర్మాణంలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందని ప్రజాస్వామ్య దేశాన్ని పరిరక్షించాలంటే తమకు కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలంటే తప్పకుండా ఓటు వేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం రాజపూర్ మండలం తిరుమలపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్యంగా యువతీ యువకులు తమకు ఇష్టమైన నాయకుల్ని ఎన్నుకునే అవకాశం అవకాశం ఉందని అదేవిధంగా తమకు కోరుకున్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ఒక్క ఓటు కూడా చాలా కీలకమన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణలో పాల్పంచుకోవాలని ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి సూచించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి

# కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల మెజారిటీతో గెలుస్తుంది

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఆశ భావం వ్యక్తం



అచ్చంపేట మే 13 (ప్రజా జ్యోతి పార్లమెంట్ ఎన్నికల్లో సోమవారం జరిగిన నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా జరిగిన పోలింగ్ బట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి రెండు లక్షల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కార్యకర్తలకు నాయకులకు ధైర్యం చెప్పారు సోమవారం ఎన్నికల సరళిని ఆయన పరిశీలించారు పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి సతీమణి రాజా బన్నీ దేవి తో కలిసి ఆయన అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో పర్యటించారు ఇందులో భాగంగా లింగాల మండలంలో పోలింగ్ బూత్లను పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడారు పోలింగ్ బూత్లలో ఏమైనా సమస్యలు ఉన్నాయని కార్యకర్తలను నాయకులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు నియోజకవర్గంలోని బల్మూర్ లింగాల అచ్చంపేట అమరాబాద్ ఉప్పునుంతల పదరా చారకొండ వంగూరు మండలాల్లో ఆయన పర్యటించారు.

## చందానగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మిరియాల రాఘవరావు దంపతులు



**శేరిలింగంపల్లి,మే13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్ పరిధిలోని సుగుణ సరస్వతి విద్యా మందిరం స్కూల్లో ఓటు వేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు దంపతులు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఓటు వేయండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..

– ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ



**కొత్తూరు మే 13 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామాన్ని కాపాడాలని జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ఓటర్లకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి పోలింగ్ బూత్ లో ఆమె తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించాలని ఓటు హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని తెలిపారు.

## ప్రజాస్వామ్య రక్షణలో మీ పాత్ర పోషించాలి

– మాజీ జెడ్పి వైస్ చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్ నవీన్ కుమార్ రెడ్డి

– ఓటు హక్కు వినియోగించుకున్న నవీన్ రెడ్డి దంపతులు



**నందిగామ, మే 13(ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్య రక్షణలో మీ వంతు పాత్ర పోషించాలి, ఓటు వేయడలో నిర్లక్ష్యం వహించవద్దు ముఖ్యంగా యువత చేతిలో దేశ భవిష్యత్తు ఉందని మాజీ జెడ్పి వైస్ చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్. నవీన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో నవీన్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. దేశ భవిష్యత్తు%ా%మన బాధ్యత భారత ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉండడానికి ఓటే పునాది అని పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ ఓటుతో నే సాధ్యం అవుతుందని చెప్పారు. ఓటు మన హక్కు మాత్రమే కాదు%ా% బాధ్యత కూడా. మన బాధ్యత నిర్వర్తించినప్పుడే హక్కుల కోసం ప్రశ్నించే అవకాశం వస్తుంది అన్నారు. ఓటు వేయడం పై నిర్లక్ష్యం చేయవద్దు అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వెయ్యాలి%ా %ప్రజాస్వామ్య రక్షణలో మీ పాత్ర పోషించాలని చెప్పారు.యువతకు మరీ మరీ చెబుతున్నా%ా %మీ ఓటుహక్కు తప్పక వినియోగించుకోండి. దేశాన్ని రక్షించండి అని నవీన్ రెడ్డి మీడియాతో కోరారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

– ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

– మల్లాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి దంపతులు



**కొత్తూరు మే 13 (ప్రజా జ్యోతి)** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఓటు హక్కును ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత వినియోగించుకున్నారు.సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఓటు హక్కును ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని కోరారు.దేశ అభ్భిద్ధికి య–ువత కీలకపాత్ర పోషించాలని, అవినీతి రహిత పాలన అందిస్తున్న వారికి ఓటు వేయాలని కోరారు.

## దేశ అభివృద్ధి నిర్మాణంలో యువత కీలక పాత్ర

– నందిగామ ఎంపీపీ ప్రియాంక



**నందిగామ, మే 13(ప్రజాజ్యోతి):** దేశ అభివృద్ధి నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ప్రజా స్వామ్య దేశాన్ని పరిరక్షించాలని తప్పకుండా ఓటు వేసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని నందిగామ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్ తెలిపారు. సోమవారం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మహిళా జడ్పిటిసి విశాల



**కొత్తూరు మే 13 (ప్రజా జ్యోతి)** మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేశంపేట మహిళా జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు. యువతి యువకులు దేశ సంరక్షణ, ప్రజాస్వామ్య ప్రభుత్వం కోసం ఓటు వేసి తమకు కావలసిన ప్రభుత్వాలను స్వేచ్ఛగా ఏర్పాటు చేసుకావాలని, దేశంలో గొప్ప ఆయుధం ఓటు హక్కు అని ఆ ఓటును వేసి స్వేచ్ఛాయుత ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## దేశ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం..!

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, మే 13(ప్రజాజ్యోతి):** దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం వీర్లపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ%ా% మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి బారీ మెజారిటీ తో గెలుస్తున్నారని అన్నారు. దేశం సురభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

– ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అరికె పూడి గాంధీ



**కూకట్ పల్లి, మే 13 (ప్రజా జ్యోతి) :** 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, దేశ భవిష్యత్తును మార్చే ఆయుధం ఓటు అని శేరిలింగంపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలు సోమవారం జరిగిన పోలింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరిక పూడి గాంధీ దంపతులు, కార్పొరేటర్ రోజా దేవి రంగారావు దంపతులు, పెద్ద భాస్కరరావు, చంద్రకాంతరావు, జనం పల్లి పురంధర్ రెడ్డి, కార్తీక్ రావు, రామచందర్రావు తదితరులు వివేకానంద నగర్ కాలనీలో బూతుల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.–

# దేశ అభివృద్ధి నిర్మాణంలో ఓటు కీలకపాత్ర పోషిస్తుంది

– పదో వార్డ్ కౌన్సిలర్ జండగూడెం కరుణశ్రీ సుదర్శన్ గౌడ్

– ఓటు హక్కును వినియోగించుకున్న జండగూడెం కరుణశ్రీ సుదర్శన్ గౌడ్



కొత్తూరు మే 13 (ప్రజాజ్యోతి) దేశ అభివృద్ధి నిర్మాణంలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందని ప్రజాస్వామ్య దేశాన్ని పరిరక్షించాలంటే తమకు కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలంటే తప్పకుండా ఓటు వేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పదో వార్డ్ కౌన్సిలర్ జండగూడెం కరుణశ్రీ సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం కొత్తూరు మున్సిపాలిటీ ప్రభుత్వ పాఠశాలలో బూత్ నెంబర్ 30 లో తమ ఓటు హక్కును జండగూడెం కరుణశ్రీ సుదర్శన్ గౌడ్ సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యంగా యువతీ,యువకులు తమకు ఇష్టమైన నాయకుల్ని ఎన్నుకునే అవకాశం ఉందని అదేవిధంగా తమకు కోరుకున్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ఒక్క ఓటు కూడా చాలా కీలకమన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందని వారు తెలియజేశారు.

# జియాగూడ, కార్వాన్ ప్రాంతాలలో పోలింగ్ ప్రశాంతం



హైదరాబాద్, మే 13 (ప్రజా జ్యోతి) : పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కార్వాన్ నియోజకవర్గం, జియాగూడ, పురానాపూల్ పరిసర ప్రాంతాలలో ప్రశాంతంగా కొనసాగింది. ఆయా ప్రాంతాలలో 42 శాతం పోలింగ్ నమోదైంది. జియాగూడ బీజేపీ కార్పొరేటర్ బోహిని దర్శన్ దంపతులు జియాగూడలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ గోల్కొండ జిల్లా జాయింట్ కన్వీనర్ బి.శివకుమార్ యాదవ్, సీనియర్ నేతలు ఎమ్.బాలకృష్ణ, రాజేందర్, జియాగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జె.లక్ష్మీనారాయణ, హిందూ జాగృతి సంస్థ ప్రతినిధులు బాబన్న, సంఘ సేవకులు డివిఎస్.రాజు, నిర్మల నీలకురం గౌడ్, తదితరులు జియాగూడ, కుల్సుంపురా ప్రాంతాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు. కుల్సుంపురా ఏసీపీ మహ్మద్ మునావర్, సీసీఎస్ ఎకనామికల్ అఫెన్సెస్ వింగ్ ఏసీపీ కెఎమ్.కిరణ్ కుమార్, కుల్సుంపురా ఇన్స్పెక్టర్ రామస్వామిల నేతృత్వంలో సుమారు 250 ప్రత్యేక పోలీసు బలగాలతో ఎప్పటికప్పుడు బందోబస్తును సమీక్షించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

(ప్రజా జ్యోతి మే13/ తలకొండపల్లి) తలకొండపల్లి మండల పరిధి వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల వెంకటయ్య అనారోగ్యంతో ఆదివారం మరణించాడు. విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000 వేల రూపాయలు సీనియర్ నాయకుడు ఆంజనేయులు గౌడ్,1000 రూపాయలు లక్ష్మీనారాయణ గౌడ్ 1000 రూపాయల చొప్పున మొత్తం 7,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఆంజనేయులు గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, వెంకటయ్య, నిరంజన్, మల్లేష్, కృష్ణయ్య, శేఖర్ ఇస్రాయి పల్లి గ్రామ పెద్ద యువ నాయకులు జంగయ్య,రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

– ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

– ఓటు హక్కును వినియోగించుకున్న కొడిచెర్ల ఎంపిటిసి రవీందర్ రెడ్డి



కొత్తూరు మే 13 (ప్రజా జ్యోతి) 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, దేశ భవిష్యత్తును మార్చే ఆయుధం ఓటు అని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామంలో ఓటు హక్కును ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి వినియోగించుకున్నారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

– మండల వ్యాప్తంగా 72.79 శాతం ఓట్లు నమోదు

– ఓటు హక్కు వినియోగించుకున్న 35, 415 మంది ఓటర్లు

– ఎఈఆర్ఓ, తహసిల్దార్ అయ్యప్ప



యాచారం, మే 13 (ప్రజాజ్యోతి): మండల వ్యాప్తంగా నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసినట్లు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి, తహసిల్దార్ అయ్యప్ప సోమవారం పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 48,656 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 17,890, స్త్రీలు 17,525 మొత్తం 35,415 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ లో ఉదయమే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం 12 గంటల వరకు 33 శాతం, మధ్యాహ్నం 3 గంటల వరకు 53.4 శాతం, సాయంత్రం 6 గంటల వరకు 72.79 శాతం నమోదు అయినట్లు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు సజావుగా ముగిశాయని పేర్కొన్నారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న

# ఆరో వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్

– సతీమణితో కలిసి ఓటేసిన దేవేందర్ ముదిరాజ్

కొత్తూరు మే 13 (ప్రజాజ్యోతి) ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉండడానికి ఓటే పునాది అని ఆరో వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కును ఆరో వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉండడానికి ఓటే పునాది అని అన్నారు.



# ప్రత్యేక గ్రామపంచాయతీకి నాలుగు కిలోమీటర్ల దూరంలో పోలింగ్ బూత్

– ఓటింగ్‌ను బహిష్కరించిన తండావాసులు

– అధికారుల చొరవతో శాంతించిన తండావాసులు



కొత్తూరు మే 13 (ప్రజా జ్యోతి) కొత్తూర్ మండల పరిధిలోని కోడిచెర్ల ప్రత్యేక గ్రామ పంచాయతీ తండవాసులు ఓటు వేయడానికి నిరాకరించారు. గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన తమ తండాకు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయలేదని నిరసిస్తూ రోడ్డు పై ధర్నాకు బైఠాయించారు. తాండవాసులు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలి అంటే నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలు మార్లు ప్రజా ప్రతినిధులు,అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని అన్నారు. సమాచారం తెలుసుకున్న అధికారులు రోడ్డుపై ధర్నా చేస్తున్న తండావాసులకు పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారుల చొరవతో ధర్నా విరమించి ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి బయలుదేరి వెళ్లారు.

# కొత్తూరులో 81 శాతం పోలింగ్ నమోదు

– ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు – అనుకూలించిన వాతావరణం

– భారీగా నమోదైన పోలింగ్





కొత్తూరు మే 13 (ప్రజా జ్యోతి) కొత్తూరులో పోలింగ్ శాతం భారీగా నమోదయింది. మండలం, మున్సిపాలిటీ వ్యాప్తంగా 81 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయం నుంచే ఓటర్లు భారీగా తరలివచ్చారు. కొత్తూరు మున్సిపాలిటీలోని కొత్తూరు, తిమ్మాపూర్, స్టేషన్ తిమ్మాపూర్, కుమ్మరి గూడ, పోలింగ్ స్టేషన్లలో ఉదయం నుంచే ఓటర్లు తరలివచ్చి ఓట్లు వేశారు. అలాగే మండల పరిధిలోని తీగాపూర్, మల్లాపూర్, మల్లాపూర్ తండా, గూడూరు, ఇనుముల్నర్వ, పెంజర్ల, కొడిచెర్ల, ఎస్బి పల్లి సిద్దాపూర్, వైఎం తండా తదితర పోలింగ్ స్టేషన్లలో భారీగా ఓటింగ్ నమోదయింది. ముఖ్యంగా వాతావరణం చల్లబడడంతో ఓటర్లు తరలివచ్చి ఓట్లు వేశారు.

## ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి



**చిన్నకోడూర్ ,మే 13(ప్రజాజ్యోతి):** మండల పరిధి గోనేపల్లి గ్రామంలో ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి ఓటు హక్కునువినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించినటువంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

## ఓటు వేసి ప్రాణం విడిచిన వృద్ధురాలు



**చేర్యాల ప్రజాజ్యోతి:** ఓటు వేసిన అనంతరం వృద్ధ మహిళా ప్రాణాలు విడిచిన ఘటన సోమవారం సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్దమ్మ గడ్డ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతు వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చేర్యాల పట్టణానికి చెందిన ఇప్పకాయల సరోజన (75) పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఓటు వేసి పోలింగ్ కేంద్రం వద్ద నుండి బయటికి రాగానే గుండె పోటుకు గురయ్యి ప్రాణాలు విడిచింది.

# పరామర్శ



**నంగునూర్ ప్రజాజ్యోతి:** నంగునూర్ మండలం నర్మేట గ్రామ ఎంపీటీసీ శనిగరం బాబు తండ్రి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సోమవారం పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మ్యాకల కనకయ్య ముదిరాజ్



**మర్కూక్ మే 13 ప్రజాజ్యోతి** )ఓటు హక్కు వినియోగించుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దని,ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు.

## రాయపోల్ మండలంలోని
## ప్రశాంతంగా ముగిసిన లోక్‌సభ ఎన్నికలు

**రాయపోల్: 13 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ లోక్ సభ ఎన్నికలు రాయపోల్ మండల పరిధిలోని గ్రామాలలో సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. రాయపోల్ మండల పరిధిలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా 32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 21,677 ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళ ఓటర్లు 11,033 మంది ఉన్నారు. పురుషులు 10,604 మంది ఉన్నారు. ఇందులో 9,769 మంది మహిళలు,9,657 మంది పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నార. మొత్తం రాయపోల్ మండల వ్యాప్తంగా 86.05 శాతం పోలింగ్ నమోదయింది. అలాగే రాయపోల్ మండల కేంద్రంలో 185 బూతులో ఈవీఎం మిషన్ మోరాయించడంతో గంటసేపు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభించారు. మిగతా 31 పోలింగ్ బూతులలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి.

## ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ప్రధాన కార్యదర్శి



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ముఖ్యమని, ఓటుతో సమాజంలో మార్పు తేవచ్చని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ అనంతుల పద్మా నరేందర్ అన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూర్చాలని కోరారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో వారు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులు తప్పు చేస్తే వారికి గుణపాఠం చెప్పాలంటే ఓటు ఒక్కటే ఆయుధమని తెలిపారు. కావున ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని కోరారు.

### బహుజన బిడ్డ నీలం
## మధు ముదిరాజ్ కే అనుకూలంగా మెదక్ ప్రజలు



**తొగుటమే 13( ప్రజాజ్యోతి):** తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామంలో పోలింగ్ బూత్ లను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై మంచి ఆదరణ వుందని నీలం మధు ముదిరాజ్ కు రెండు లక్షల మెజారిటీతో గెలవబ-తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ కోఆర్డినేటర్ విజయ్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్ గ్రామ మాజీ సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశం గ్రామ పార్టీ అధ్యక్షులు మిద్దె సంతోష్ ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షులు ప్రవీణ్ సీనియర్ నాయకులు పంది రాజు, ఒళపు నారాయణ,రాములు,నర్సింలు, ఆంజనేయులు, కనేశ్, భూమయ్య, స్వామి, నాగరాజు, షఫీ శేఖర్, ప్రశాంత్, సాజిద్, ఆంజనేయలు పాల్గొన్నారు.

## ఎంపీగా వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయం

– ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**తొగుటమే 13 (ప్రజాజ్యోతి)**బీ మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామిరెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపేటలో ఆయన పర్యటించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. దుబ్బాక మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీకి పునాది రాయి అని ఎన్నికలు ఏవైనా ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే జనం బిఆర్ఎస్ వైపే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న చక్రధర్ గౌడ్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తాలో బూత్ నెంబర్ 76 ఎస్ఆర్ డిజి స్కూల్ లో ఓటు హక్కు ని వినియోగించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్



## దొంతిలో పోలింగ్ సెంటర్‌ను

# పరిశీలించిన ఎన్నికల ప్రత్యేక అధికారి సమీర్ మాధవ్



**శివంపేట ప్రజాజ్యోతి:**శివంపేట మండలం దొంతి గ్రామంలో పోలింగ్ సెంటర్ ను పరిశీలించిన ఎన్నికల ప్రత్యేక అధికారి సమీర్ మాధవ్, పోలింగ్ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం,అత్యవసర పరిస్థితులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు అందించడం కోసం అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను, మహిళల కోసం,పిల్లల కోసం, ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు, వారి వెంట మండల ఎన్నికల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ చారి,బుచ్చ నాయక్,ఆర్ ఐ కిషన్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు,

# పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ అభ్యర్థి



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 13** ఎంపీ ఎన్నికల నేపథ్యంలో పిట్లం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలో, పోలింగ్ జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆయన ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచించారు.

# శంకరన్న మీరు మారలేదు..

– ఎమ్మెల్యేగా ఎన్నికైనా అంతకు ముందులాగే అందరితో కలిసి




**కొత్తూరు మే 13 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందరూ ముద్దుగా పిలుచుకునే శంకరన్న ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ఏం మారలేదు అంటున్నారు కార్యకర్తలు.అంతకుముందు లాగానే అందరితో కలిసి ఆప్యాయంగా సాధక బాదకాలు వింటూ కలిసిపోతున్నాడని చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొత్తూరు మండలంలోని పెంజర్ల మాజీ సర్పంచ్ మామిడి వసుంధరమ్మ గారి ఇంటికి వచ్చి వారిని ఆప్యాయంగా పలకరించి వారింట్లో టిఫిన్ చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి తో కలిసి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇవన్నీ చూసిన పక్కన ఉన్న కార్యకర్తలు శంకరన్న మీరు మారలేదని చెబుతున్నారు.

# ఓటు వేయడం మనందరి హక్కు, బాధ్యత

– మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

– ప్రజాస్వామ్యంలో ఇది సామాన్య మానవుని హక్కు

– ఓటు హక్కు వినియోగించుకున్న లావణ్య దేవేందర్ యాదవ్



**కొత్తూరు మే 13 (ప్రజా జ్యోతి)** ఓటు వేయడం మనందరి హక్కు,బాధ్యత అని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. సోమవారం కొత్తూరు మున్సిపాలిటీ ప్రభుత్వ పాఠశాలలో బూత్ నెం 29 లో ఓటు హాక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యబద్ధంగా మంచి పరిపాలన ప్రభుత్వాన్ని ఎంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ సూచించారు.

# వికారాబాద్ జిల్లాలో 68.2 శాతం పోలింగ్ నమోదు





**వికారాబాద్ ప్రతినిధి, మే13(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ 68.2 శాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా పరిధిలోకి వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. వికారాబాద్ పరిగి తాండూర్ నియోజకవర్గాలు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోకి రాగా, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం మాత్రం మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. జిల్లాలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా 9 గంటల వరకు వికారాబాద్ లో 10.37 శాతం, తాండూర్ లో 11.85 శాతం, పరిగి లో 10.9 శాతం కొడంగల్ లో 11.19 శాతం పోలింగ్ నమోదయింది. అదేవిధంగా ఉదయం 11 గంటలకు వికారాబాద్లో 27.3 శాతం, తాండూర్ లో 23.12 శాతం, పరిగిలో 25.61 శాతం, కొడంగల్లో 29.32 శాతం పోలింగ్ నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు వికారాబాద్ లో 45.16 శాతం, తాండూర్ లో 41.05 శాతం, పరిగిలో 43.57 శాతం, కొడంగల్ లో 47.59 శాతం పోలింగ్ శాతం నమోదయింది. మధ్యాహ్నం మూడు గంటల వరకు వికారాబాద్ లో 57.63 శాతం, తాండూర్ లో 54.95 శాతం, పరిగిలో 56.36 శాతం, కొడంగల్ లో 60.44 శాతం పోలింగ్ నమోదయింది. సాయంత్రం ఐదు గంటల వరకు వికారాబాద్ లో 66.86 శాతం, తాండూర్ లో 63 శాతం, కొడంగల్ లో 65.54 శాతం, పరిగిలో 62.59 శాతం పోలింగ్ శాతం నమోదయింది. చివరగా సాయంత్రం 6 గంటల వరకు వికారాబాద్ లో 69.44 శాతం, తాండూరులో 67 శాతం, పరిగిలో 65.98 శాతం, కొడంగల్లో 71.04 శాతం పోలింగ్ శాతం నమోదయింది.

# చేర్యాలలో బీఆర్ఎస్-కాంగ్రెస్ నేతల మధ్య ఘర్షణ

– పలువురి నాయకులకు గాయాలు



**చేర్యాల ప్రజాజ్యోతి :** పోలింగ్ కేంద్రాల వద్దకు బిఆర్ఎస్ నాయకులు పార్టీ కండువాల ప్రచారం నిర్వహిస్తున్నారన్న మేరకు కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం,తోపులాట చోటుచేసుకున్న ఘటన సిద్ధిపేట జిల్లా చేర్యాల పట్టణంతో పాటు,దూల్మిట్ట మండలం భైరన్ పల్లిలో చోటుచేసుకుంది. బిఆర్ఎస్ నాయకులు పార్టీ కండువాలతో చేర్యాల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల 40బూత్,పెద్దమ్మ గడ్డ బాలుర పాఠశాల పోలింగ్ కేంద్రాలకు అలాగే దూల్మిట్ట మండలం భైరన్ పల్లి ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రాల వద్దకు బిఆర్ఎస్ పార్టీ కండువాలతో ప్రచారం నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడు కొమ్మూరి రాకేష్ రెడ్డి అభ్యతరం వ్యక్తం చేశారు. అలాగే చేర్యాల మండల కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాల వద్దకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించడానికి వచ్చిన క్రమంలో కూడా బిఆర్ఎస్ నాయకులు పార్టీ కండువాలతో పోలింగ్ కేంద్రాల వద్దకు రావడంతో కాంగ్రెస్ నాయకులు రాకేష్ రెడ్డి అభ్యతరం చెప్పడంతో బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాటతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ ఘటనలో కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి కి గాయాలయ్యాయి.పోలింగ్ కేంద్రాల వద్దకు పోలీసులు చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టి,గొడవను సద్దుమ- ణిగించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

– పలు గ్రామాల్లో మొరాయించిన ఈవీఎంలు

– అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు





**కోహెడ, మే 13(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని పార్లమెంట్ ఎన్నికలు 97,98,99, 100 నెంబర్ బూతుల్లో ఉదయం: 7:00 గంటల నుంచే ఓటర్లు బూతులకు క్యూ కట్టారు. ఎండ కారణంగా.. ఉదయం పూట ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ బూతుల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోగా.. మధ్యాహ్నం సమయంలో కొంత సన్నగిల్లింది. పోలింగ్ ముగిసే చివరి గంటల్లో ఒక్కసారిగా పోలింగ్ శాతం పెరిగింది. దీంతో.. పెద్ద ఎత్తున ఓటర్లు క్యూ లైన్లలో బారులు తీరుతూ ఓట్లు వేశారు.నడవలేని వారిని, వయోవృద్ధులను కొందరు ప్రత్యేకంగా వీల్ చైర్లలో పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి ఓటు వేయించి తీసుకువెళ్ళారు. వింజపల్లి, రామచంద్రాపూర్, పరివేద గ్రామాల్లో కొన్ని నిమిషాలు వరకు ఈవీఎంలు మోరాయించాయని ఓటర్లు ప్రజా జ్యోతి కి విన్నవించుకున్నారు. 27 గ్రామాల్లో మొత్తం 50 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.ఓటర్లు 37,245, 29,658 ఓట్లు పోలైనవి, పురుషులు 14,713 మహిళలు 14,945. 79.63 శాతం నమోదయింది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసినాయి.

# మల్కాజిగిరిలో ప్రశాంతంగా పోలింగ్

– మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 51.97 శాతం పోలింగ్ – పోలింగ్ సరళిని పరిశీలించిన అభ్యర్థులు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

– ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు – ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజాప్రతినిధులు



**మల్కాజిగిరి/ మౌలాలి, మే 13, (ప్రజాజ్యోతి):** సోమవారం నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 51.97 శాతం పోలింగ్ జరిగింది. 2,64,019 ఓట్లు పోలైనాయి.మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో...46.27 శాతం (సాయంత్రం..5.30 గంటల వరకూ) ఉదయం 11 గంటల వరకూ 15.05 % ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం 3గంటల వరకూ 37.69 శాతం ఓట్లు పోలైనాయి. చివరి కొంత వేగం పుంజుకోవడంతో 51.97 % వరకూ ఓట్లు పోలైనాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు బిజేపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు చెందిన అభ్యర్థులు విజయం కోసం ఈ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ లలో ఉదయాన్నే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు చేరారు. ఎండలు ఎక్కువగా ఉ ండటంతో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల లోపు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. ముఖ్యంగా యువ ఓటర్లు సందడి అధికంగా కనిపించింది. వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బి. కమలాదేవి అనే వృద్ధురాలు (76) మల్కాజిగిరిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసారి కొత్తగా ఓటు హక్కు పొందిన యువతి, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో ఉదయమే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు వేశారు. మల్కాజిగిరి సర్కిల్ 141 డివిజన్ లోని సిద్ధార్థ స్కూల్ బూత్ లో ఇద్దరి ఓట్లు గల్లంతు అయ్యా యి. గత 20 సంవత్స రాల నుండి మల్కాజిగిరి భాష్యం స్కూల్ సమీపం లోనే నివాసం ఉంటున్నా మని గత ఎన్నికల్లో కూడా తాము ఓట్లు వేశామని, తమ ఓట్లను ఎందుకు తొలగించారని వెంకటే శ్వర్లు, లక్ష్మీ అనే వృద్ధులు ఆవేదన వెలిబుచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద మధ్యాహ్నం ఓటర్ల సందడి తగ్గడంతో పోలింగ్ మందగించింది. బిజేపి, కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీల నుంచి పోటీ చేసిన ఎంపీ అభ్యర్థులు ఈటల రాజేందర్, సునిత మహేందర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డితో పాటు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,కార్పోరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తదనంతరం వారు మల్కాజిగిరి, మౌలాలి, నేరేడ్ మెట్ , గౌతంనగర్, ఆనంద్ బాగ్ ,వినాయక్ నగర్ డివిజన్ లలో పోలింగ్ సరళిని పరిశీలిం చారు. మల్కాజిగిరిలోని జెడ్పీహెచ్ ఎస్ బాయ్స్ హై స్కూల్లో పోలింగ్ సరళిని కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునిత మహేందర్ రెడ్డి, మౌలాలి,వినాయక్ నగర్ డివిజన్ లలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున, కార్పొరే టర్లు గున్నాల సునీత శేఖర్ యాదవ్, క్యానం రాజ్యలక్ష్మి పరిశీలించారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ , మౌలాలి,ఆర్టీసీ కాలనీలలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బీఆర్ ఎస్ నాయకులతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ ఆనంద్ బాగ్ లో తన ఓటు ను వేశారు. మల్కాజిగిరి డివిజన్ లో కార్పొరేటర్ శ్రవణ్ కుమార్,గౌతంనగర్ డివిజన్ లో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, మౌలాలి డివిజన్ లో కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, వినాయక్ నగర్ డివిజన్ లో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, నేరేడ్ మెట్ డివిజన్ లో కార్పొరేటర్ కొత్త పల్లి మీనా ఉపేందర్ రెడ్డి లు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఆయా డివిజన్ లలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ,ఓటింగ్ సరళిని అడిగి తెలుసు కున్నారు.అదే విధంగా కాంగ్రెస్, బిజేపి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తమ ఓటు వేసిన అనంతరం పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ శాతం అడిగి తెలుసు కున్నారు. బీఆర్ ఎస్ మల్కాజిగిరి ఎన్నికల ఇన్ ఛార్జ్,ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్, బిఆర్ఎస్ మల్కా జిగిరి నియోజక వర్గం సీనియర్ నేత బద్దం పరుశు రాంరెడ్డి,జవహర్ నగర్ కు చెందిన కార్పొరేటర్ ఏకె మురుగేష్,మాజీ కార్పొరేటర్లు ఎన్. జగధీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ కె మహేష్ , మాజీ ఛైర్మన్ ఎం.బాలింగం, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భానుప్రకాశ్, జిల్లా ఉప కోశాధికారి జీడి.బాల చందర్ గౌడ్, సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు మోనార్.భాగ్యానంద్, అమీనుద్ధీన్, దుంబాల సత్తయ్య , ఉస్మాన్,తోట నాగేష్ , ఆదినారాయణ, వంశీ ముదిరాజ్ ,జోగు శ్రీనివాస్, ఎస్ కె బాబా, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్,కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్,మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నేతలు బోన గిరి. సురేష్ యాదవ్, జీఎన్ వీ సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్,పిట్టల నాగరా జు,బి.మోహన్ రాజ్ , సిరిగిరి రాజు తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఆయా డివిజన్ లలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వృద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి, తమ ఓటును వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహణకు రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి ఆధ్వర్యంలో గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు.

**ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం 'కారు' గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ను ఆదరించిన మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద మర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ నాయకత్వంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మల్కాజిగిరి లో బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకు నాంది కాబోతోందన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలకే ఓటు వేశారు –మైనంపల్లి హన్మంత రావు, మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు నెలలోనే అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ హామీ పథకాలకేప్రజలు ఓటు వేసినందుకుమల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. అదే విధంగా మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంతో పాటు రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసిన మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.లక్షన్నర మెజారిటీతో 'ఈటల రాజేందర్' గెలుపు ఖాయం : ఈటల జమున ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు గ్రహించారని ఈ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని ఈటల రాజేందర్ సతీమ ణి ఈటల జమున తెలి పారు.దేశమంతా నరేంద్ర మోదీ నామ జపం,బీజేపీ పవనాలు బలంగా వీస్తున్నాయని ఆయనకు మద్దతుగా మల్కాజిగిరి ప్రజలు కమలం పువ్వు గుర్తు కు ఓటేశారన్నారు. మల్కాజిగిరి లో 'ఈటల రాజేందర్'లక్షన్నర భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసిన ప్రజలకు ఈటల జమున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జగిత్యాలలో పోలింగ్... ఏ 69.87 శాతం

– జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ – ఓటు కోసం బారులు తీరిన ప్రజలు – జిల్లాలో పోలీసుల భారీ బందోబస్తు

**జగిత్యాల ప్రతినిధి / మెట్ పల్లి, మే 13 (ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 69.87 శాతం పోలింగ్ నమోదయినట్లు అధికారులు ప్రకటించారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీసు అధికారులు తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 2,45,249 ఓట్లకు గాను 70.07 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని అధికారులు తెలిపారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 2,36,675 ఓట్లకు గాను 68.55 శాతం పోలింగ్ నమోదు అయింది. అలాగే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ధర్మపురి అసెంబ్లీ





నియోజకవర్గంలో 2,30,786 ఓట్లకు గాను పోలింగ్ నమోదైనట్లు ప్రకటించారు. ఎన్నికల కమిషన్ ఈసారి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. వేసవి కాలం దృష్ట్యా ఓటర్లు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకే పోలింగ్ కేంద్రాల వద బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకుకోగా మధ్యాహ్నం ఎండకు పోలింగ్ కేంద్రాలు ఓటర్లు రాకపోవడంతో బోసిపోయాయి. తిరిగి 4 గంటల నుండి 6 గంటల వరకు ఓటర్లు పెద్ద ఎత్తున ఓట్లు వేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ, డిఎస్పీలు పోలింగ్ కేంద్రాలు పరిశీలించి ఓటింగ్ సరళిని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా ఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు.